క్లుప్తంగా

మెనూ విధిగా అమలు చేయాలి



మధ్యాహ్న భోజనాన్ని రుచి చూస్తున్న ఎంఈఓ మునిసుబ్రమణ్యం

బుచ్చినాయుడుకండ్రిగ: ప్రభుత్వ పాఠశాల్లో అమలు అవుతున్న మధ్యాహ్న పథకంలో తప్ప నిసరిగా ప్రభుత్వ మెనూ అమలు చేయాలని ఎంఈఓ మునిసుబ్రమణ్యం తెలిపారు. శని వారం ఆయన బుచ్చినాయుడుకండ్రిగలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, రుచి చూశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన రుచిక రమైన భోజనాన్ని పెట్టాలని, వంట నిర్వాహ కులు అవకతవకలకు పాల్పడితే తొలగిస్తామ న్నారు. భోజనాన్ని వృథా చేయకుండా కడుపు నిండా తినాలని తెలిపారు.

స్కూల్ గేమ్స్ సెక్రటరీకి సత్కారం



ఎస్.బాబును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నాగలాపురం: తిరుపతి జిల్లా స్కూల్ గేమ్స్ సెక్ర టరీగా నాగలాపురం వ్యాయామ ఉపాధ్యాయు లు ఎస్.బాబును ఎంపికయ్యారు. ఈ మేరకు ఎంఈఓలు బాబయ్య, జనార్దనరాజు ఆధ్వర్యం లో ఆయన్ని ఘనంగా సత్కరించారు. హెచ్ఎం కస్తూరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ



దాతలిచ్చిన విద్యా సామగ్రితో విద్యార్థులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని చల్ల మాంబపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉన్న 45 మంది విద్యార్థులకు శనివారం స్కూల్ మేళా రూరల్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో విద్యా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు మాట్లాడు తూ స్కూల్ మేళా రూరల్ ఎడ్యుకేషన్ పేరుతో బాగా స్థిరపడిన పూర్వ విద్యార్థులు కొంతమం ది స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి, ఐదేళ్లుగా పాఠశాల విద్యార్థులకు స్కూలు బ్యాగ్, ప్యాడ్, జామెట్రిక్ బాక్స్, పెన్, పెన్సిల్, స్కెచ్‌పెన్నులు, ఒక జతదుస్తులు, గొడుగు, వాటర్ బాటిల్‌ను పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. పేద విద్యార్థులకు విద్యా సామగ్రి ఎంతగానో ఉప యోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వెంకటేష్, అరుణ్‌కుమార్, నారయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్యంతో పాడి రైతులకు లాభాలు



క్యాన్లు అందుకున్న పాడిరైతులతో శేఖర్‌రెడ్డి

ఏర్పేడు: పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తే పాడి రైతులు లాభాలను ఆర్జించవచ్చని శ్రీజ డెయిరీ క్లస్టర్ మేనేజర్ శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఇసుకతాగేలి, కొత్తవీరాపురంలో శ్రీజ డెయిరీ ఆధ్వర్యంలో పాడి రైతులకు బోన స్‌తోపాటు ఉచిత క్యాన్‌లు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది డెయిరీకి వచ్చే ఆదాయాన్ని పాడి రైతు లకు బోనస్ రూపంలో చెల్లిస్తున్నట్లు తెలిపారు. శ్రీజలో అత్యధికంగా మహిళా పాడి రైతులు ఉన్నట్లు పేర్కొన్నారు. డెయిరీ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీజ డెయిరీ పశువైద్యాధికారి నరేంద్ర గోపాల్, ఏరియా అధికారి చెన్నకేశవ, సూపర్‌వైజర్ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

శ్మశానానికి స్థలం కేటాయించండి



నిరసన తెలుపుతున్న గిరిజనులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కాం పాళెం పంచాయతీ పరిధిలోని చల్లంవారి గిరి జన కాలనీలో శ్మశానానికి స్థలం కేటాయిం చాలని శనివారం గిరిజనులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ తమ కాలనీలో 30 కుటుంబాలు ఉన్నాయని, మృతి చెందిన వారిని పూడ్చటానికి స్థలం లేకపోవటం తో నానా అవస్థలు పడుతున్నామని తెలిపారు. శ్మశానాన్నికి స్థలం కేటాయించాలని పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించు కోలేదన్నారు. అధికారులు స్పందించి శ్మశానా న్నికి స్థలాన్ని కేటాయించాలని కోరారు.

తాగునీటి అ(వ్య)వస్థ



ముచ్చటగా మూడు వీధులున్న ఎస్టీ కాలనీ.. 85 కుటుంబాల అవసరాలకు ఒక్కొక్క వీధిలో రెండేసి చేతి పంపులు.. అయినా ఒక్క పంపులోనూ నీరొస్తే ఒట్టు.. తాగునీటి వ్యవస్థ ఉన్న ప్పటికీ ఆ గిరిజనులకు అవస్థలు తప్పడం లేదు. చేతిపంపులు ఏళ్ల తరబడి నిరుపయోగం.. మరమ్మ తులకు నోచుకోని వైనం.. అధికారులకు విన్నవించినా ఫలితం శూన్యం.. వెరసి ఆ గిరిజనులు నీటి బిందెలతో పరుగులు పెడుతున్నారు. ఇదీ నారాయణవనం మండలంలోని బొప్పరాజుపాళెం పం చాయతీ లక్ష్మీపురం ఎస్టీ కాలనీ వాసుల దుస్థితి.

నారాయణవనం: మండలంలోని బొప్పరాజు పాళెం పంచాయతీ లక్ష్మీపురం ఎస్టీ కాలనీలో సుమారు 80 కుటుంబాలున్నాయి. వీరందరూ గిరిజనులే. ఈ కాలనీలో కేవలం మూడు వీధులే ఉన్నాయి. ప్రతి వీధిలోనూ రెండు వంతున చేతి పం పులు ఏర్పాటు చేసి ఉన్నారు. అయితే తాగడానికి నీరు మాత్రం లేదు. దీంతో వీరు తాగునీటి కోసం బిందెలతో సుదూర ప్రాంతాలకు పరుగులు పెట్టా ల్సిన పరిస్థితి నెలకొంది. ఆ వివరాలేమిటో చేతిపం పుల వారీగా పరిశీలిద్దాం.

ఎస్టీ కాలనీలో తొలివీధిలో గతంలో ఏర్పాటు చేసిన చేతి పంపు ఇది. దీనికి ఎప్పుడో మరమ్మతుల కోసం హెడ్‌ను తొలగించారు. కొద్ది రోజులు ఆలస్యం కావడంతో పిల్లలు ఆడుకుంటూ బోరులో రాళ్లు వేశారని వదిలేశారు.

మొదటి పంపు పాడైందని పది అడుగుల దూరం లో మరో బోరును తవ్వించి, చేతి పంపును అమర్చారు. పైపు కింది భాగంలో వాల్వ్ లెదర్ పాడైంది. దీంతో పంపు ఎంత కొట్టినా నీరు రావడం లేదు. దీన్ని మరమ్మతులు చేయడాన్నే అధికారులు మరచిపోయారు. దీంతో ఆ చేతి పంపుకూడా నిరు పయోగంగా ఉంది.

రెండో వీధి తూర్పున చివరి ఇంటి సమీపంలో మరో చేతి పంపు మరమ్మతులకు గురికావడంతో హెడ్‌ను తొలగించి ఏళ్లు గడుస్తున్నా.. నేటికీ మరో హెడ్‌ను అమర్చి వినియోగంలోకి తెచ్చిన దాఖలు లేవు.

అదే వీధి తూర్పు చివరన(మూడో బోరు) ఏడాది క్రితం సర్పంచ్ మునికుమారి భర్త బోరును తవ్విం చి, మోటార్‌ను అమర్చారు. వినియోగంలోకి తేవ డంపై మాత్రం శ్రద్ధ చూపలేదు. రూ.వేల వ్యయం తో ఏర్పాటు చేసిన ఈ బోరు మోటారు నిరుపయో గంగా ఉన్నా.. స్పందించే వారే లేరు.

రెండో వీధి మరో చివర(పడమర వైపు) మరో చేతి పంపు ఉంది. ఇది ఎంత కొట్టినా నీరు రాదు. బోరులో తుప్పుపట్టి రంధ్రాలు పడ్డాయి. పైపులు మార్చకపోవడంతో ఎంత ప్రాయాసపడి చేతిపంపు కొట్టినా చుక్క నీరురావడం గగనమని కాలనీలోని ఎస్టీ మహిళలు వాపోతున్నారు.



కాలనీలో నిరుపయోగంగా చేతి పంపు



రెండో వీధిలో పాడైన బోరు

త్రీఫ్యూజ్ కరెంటు లేకుంటే..



రక్షిత నీటి పథకంలో భాగంగా 20 వేల లీటర్ల సామర్థ్యంతో నిర్మించిన నీటి సంప్ దాహాన్ని తీరుస్తోం ది. ఉదయం ఆరు నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు త్రీఫ్యూజ్ కరెంటు సరఫరా ఉంటుంది. అప్పడే నీరు వస్తుంది. వర్షాలు కురిసినా, మరమ్మతులతో కరెం టు రాకపోతే ఆరోజు తాగునీటి కోసం అవస్థలు తప్పదు. చేతి పంపులను మరమ్మతు చేస్తే మాకు మేలు చేకూరుతుంది.

-సుబ్బలక్ష్మి, లక్ష్మీపురం ఎస్టీ కాలనీ

తాగడానికి నీరుండదు



మూడు ఫేజుల కరెంట్ లేకుంటే తాగడానికి నీరుం డదు. తాగునీటి బోరుకు 24 గంటల కరెంటు ఉంటే నీటి కష్టాలు ఉండవు. గాలులకు, వర్షాలకు ఉదయం పూట మోటారు కరెంట్ ఉండదు. తాగడానికి నీరు ఉం డదు. చేతి పంపులు పనిచేయవు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీల వద్ద కొళాయిల నీరే మా అవసరాలను తీరుస్తోంది. ఏదాది క్రితం కొత్తగా ఏర్పాటు చేసిన బోరుమోటారును విని యోగంలోకి తీసుకురావాలి.

-ఆదివాసులు, లక్ష్మీపురం ఎస్టీ కాలనీ

ముక్కంటి సేవలో దర్శకుడు కేఎస్ రవికుమార్



ఆలయం వద్ద కేఎస్ రవికుమార్

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీ శ్వరస్వామిని శనివారం ప్రముఖ దర్శకులు కేఎస్ రవికుమార్ దర్శించుకున్నారు. ఆలయాధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధి వద్ద వేదపండితులు ఆయన్ని ఆశీర్వదించి, స్వామి,అ మ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా ఊంజల్ సేవ

నారాయణవనం: పద్మావతీ సమేత కల్యాణ వేంకటే శ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామివారి సేవ కనులపండువగా నిర్వహించారు. సుప్రభాత సేవతో ఆలయాన్ని తెరచిన అర్చకులు నిత్యపూజా కార్యక్రమాలను చేశారు. ఉదయం నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను అం దుకున్నారు. సాయంత్రం కైంకర్యాలను పూర్తి చేసిన అనంతరం అర్చకులు తిరుచ్చి వాహనంపై శ్రీదేవీ, భూదేవీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామివారిని కొలువుదీర్చారు. ఊంజల్ మండపానికి వేంచేపు చేసి, ఊంజల్‌సేవ నిర్వహించారు. ఆలయాధికారి నాగరాజు, ఆర్జితం అధికారి భరత్, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర భట్టాచార్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

దీన మృతి పార్టీకి తీరనిలోటు



దీన భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న నూకతోటి రాజేష్

సత్యవేడు: వైఎస్సార్ సీపీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి చురుగ్గా పనిచేసే డి.దీన అలియాస్ కాళిదాస్(23) మృతి పార్టీకి తీర నిలోటని ఆ పార్టీ సత్యవేడు నియోజక వర్గ సమ న్వయకర్త నూకతోటి రాజేష్ అన్నారు. సత్యవేడు పంచాయతీ పరిధిలో కోటమిట్టకు చెందిన వైఎస్సా ర్‌సీపీ నాయకుడు దీన శనివారం ఉదయం మృతి చెందాడు. సమాచారం అందుకున్న నూకతోటి రాజేష్ కోటమిట్టకు చేరుకుని, మృతుడి తండ్రి ఆర్ బాబు, కుటుంబసభ్యులను పరామర్శించి, ఓదా ర్చారు. దీన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్టీ ఎన్నికల్లో తనవెంటే ఉం టూ క్రియాశీలకంగా పనిచేశారని గుర్తు చేసుకొన్నారు. సత్యవేడు పార్టీ నాయకుల్లో తనతో అతి సన్నిహితంగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. చిన్న వయస్సులోనే దీన మృతి చెందడం తనను కలచి వేసిందన్నారు. ఈ కార్యక్ర మంలో సురుటుపల్లి ఆలయం మాజీ చైర్మన్ ఏపీఎం బాలాజీ రెడ్డి, జిల్లా మహిళా సభ్యురాలు మస్తానీ, సీనియర్ నాయకులు ఎంపీ రవి, బెల్లు రమేష్, పళని, ఎంపీటీసీ సభ్యులు పునిదకుమార్, వార్డు సభ్యులు దయాళన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీలో వేడుకగా గోపూజోత్సవం



గోపూజ చేస్తున్న వేద పండితులు

శ్రీసిటీ(సత్యవేడు): శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో స్థానిక ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం గోపూజోత్సవం వేడుకగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు, సుప్రభా తసేవతో వేడుకలు ప్రారంభమయ్యాయి. వేంక టేశ్వర మహత్యంలోని గోవింద..గోమాత మధ్య ఉన్న పవిత్ర బంధాన్ని వేద పండితులు తెలియ జేస్తూ గోపూజ ప్రాముఖ్యతను వివరించారు. తిరుపతి ,తిరుమల దేవాస్థానానికి చెందిన అన్న మాచార్య ప్రాజెక్టు అధ్వర్యంలో సాగిన అన్నమయ సంకీర్తనావళి భక్తులను అలరించింది. కే.భరద్వా జ్(కీబోర్డు), కే. గోపి(తబల), జీ. శ్రీనివాసులు (శృ తి) అందించగా ప్రఖ్యాత సంగీత విద్వాసులు టి తేజోవతి ఈ సందర్భంగా గోవింద నామావళిని ఆలపించారు. తిరు వెంకట రామానుజ భక్త సమాజం సభ్యులు వేంకటేశ్వరస్వామిని కీర్తిస్తూ భజలు చేశారు. గోపూజోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. భక్తులకు స్వామి వారి తీర్థ అన్న ప్రసాదాలు అంద జేశారు.

అనుమానాస్పద స్థితిలో గుర్తుతెలియని మహిళ మృతి



వరదయ్యపాళ్యం: మండలంలోని చిన్న పాండూరు పంచాయతీ వీకేఆర్‌వై కాలనీ సమీపంలో రోడ్డు పక్కనే గుర్తుతెలియని మహిళ అనుమానాస్పద స్థితి మృతి చెందింది. మహిళ మృతదేహాన్ని స్థాని కులు శనివారం రాత్రి గుర్తించి, పోలీసులకు సమా చారం అందజేశారు. స్థానికుల కథనం మేరకు.. చిన్నపాండూరులో గుర్తు తెలియని 55 ఏళ్ల మహిళ కొంత కాలంగా తిరుగుతోంది. ఆపోలో టైర్ల పరి శ్రమ రహదారిలోని వీకేఆర్‌వై కాలనీ సమీపంలో హైవేకు పక్కనే చెట్ల పొదల వద్ద మహిళ విగతజీవి గా పడి ఉన్నట్లు శనివారం రాత్రి పరిశ్రమకు వెళ్లే కార్మి కులు గుర్తించి, పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు ఘటనా స్థలాని కి చేరుకుని పరిశీలించగా మహిళ మృతి చెందినట్లు గుర్తించారు. శవ పంచనామా నిమిత్తం సత్యవేడు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు అనుమా నాస్పద మృతిగా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తు న్నట్లు శ్రీసిటీ సీఐ భాస్కర్ తెలిపారు.

మహిళకు ఆర్థిక సాయం

రేణిగుంట:మండలంలోని తారకరామానగర్‌కు చెం దిన విజయలక్ష్మి అనే మహిళకు సంఘ సేవకురాలు లోకేశ్వరీరెడ్డి ఆర్థికసాయం చేసి, అండగా నిలి చా రు. గత నెల 23వ తేదీన విజయలక్ష్మి భర్త నాగ భూ షణం అనారోగ్యంతో మృతి చెందాడు. అప్పటి నుంచి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విజయలక్ష్మి గురించి తెలుసుకుని ఆమెను శనివారం పరామర్శిం చి, ఓదార్చారు. ఆమెకు తన వంతుగా రూ.5 వేలు నగదు అందజేశారు. శశికళ, ఉష, మమత, అశ్విని, భారతి, సునీత, జుబేదా పాల్గొన్నారు.

వైద్యులపై దాడులు అరికట్టాలి

సత్యవేడు: వైద్యులపై నిరంతరం జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను అమలు చేయాలని డాక్టర్ ఎం ఎస్ సురేష్ కోరారు. కోల్‌కతాలో హత్యాచారానికి గురైన వైద్యురాలికి సంఘీభావం తెలుపుతూ స్థానిక కమ్యూనిటీ వైద్యశాల డాక్టర్లు, దాసుకుప్పం , పాండూరు పీహెచ్‌సీ డాక్టర్లు, వైద్యసిబ్బంది, వైద్యశాల పారిశుద్ధ్యకార్మికులు కలసి గాంధీరోడ్డు, నేతాజీ రోడ్డు తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేసి, రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన తెలి పారు. అనంతరం తహసీల్దార్ టీవీ సుబ్రమణ్యం కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు విద్యాసాగర్ రావు, హరిప్రసాద్, మానస, సోహైల్, చంద్రన్, రమాగౌరి, పాల్గొన్నారు.

బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలి

శ్రీకాళహస్తి: కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో జూనియర్ మహిళా వైద్యురాలిపై జరిగిన దారుణ హత్య ఘటనపై శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలో శనివారం వైద్యులు నిరసన తెలిపారు. శనివారం వారు ఓపీ సేవలను నిలిపివేశారు. మహిళా వైద్యు రాలిపై అత్యాచారం, హత్యకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు.



సత్యవేడులో వైద్యుల నిరసన



శ్రీకాళహస్తిలో..

ఈవీఎంల గోడౌన్ తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న వివేక్ యాదవ్

రేణిగుంట: విమానాశ్రయం సమీపంలో ఉన్న ఈవీఎం వేర్ హౌస్(గోడౌన్)ను శనివారం రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి వివేక్ యాదవ్ తనిఖీ చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా రెవెన్యూ అధికారి పెంచలకిషోర్, ఈవీఎం నోడల్ అధికారి కోదండ రామిరెడ్డితో మాట్లాడి పలు వివరాలు తెలుసుకున్నారు. ఈవీఎం వేర్ హౌస్ వద్ద 24/7 భద్రత ఏర్పాట్లు, సీసీ కెమెరాల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లపై సీఈఓ సంతృప్తి వ్యక్తం చేశారు.

వీరభద్రుని ఉత్సవం.. పరిసమాప్తం



పల్లకిలో వీరభద్రుడు

నారాయణవనం: స్థానిక టీటీడీ అనుబంధ భద్రకాళి సమేత వీరభద్రస్వామివారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం సాయంత్రం ధ్వజావరోహణంతో పరిసమాప్తమయ్యాయి. అం తకుముందు అమ్మవారితో స్వామివారు పల్లకిపై విహరించారు. ఉదయం ఆలయాన్ని తెరచిన అర్చకులు నిత్య పూజా కైంకర్యాలు, ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం చేశారు. ఆలయంలో ఏర్పాటు చేసిన గంగాళంలో వీరఖడ్గస్నానం చేయిం చారు. సాయంత్రం భద్రకాళీ అమ్మవారితో వీరభ ద్రుడు పల్లకి అధిరోహించి గ్రామ వీధుల్లో విహరిం చారు. ఆలయానికి చేరుకున్న ఉత్సవర్లకు ఆస్థానం నిర్వహించి దూప, దీప నైవేద్యాలను సమర్పిం చారు. సాయంత్రం 7 గంటలకు ధ్వజావరోహణం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆలయాధికారి నాగరాజు పర్యవేక్షించారు.

భూములు అప్పగించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న షికారీ నాయకుడు

0ఏర్పేడు: తమ భూములను అప్పగించాలని మం డలంలోని చింతలపాళెం పంచాయతీ మరాఠీ పురం షికారీలు జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాతోతు హుస్సేన్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టరేట్‌లో షికారీల సంఘం నాయకుడు పరశునాథ్ శనివారం జాతోతు హుస్సేన్‌ను కలిసి సమస్యపై వినతిపత్రం అందజేశారు. చింతలపాళెం రెవెన్యూలో షికారీలకు ప్రభుత్వం మంజూరు చేసిన డీకేటీ భూములు ఉన్నాయని చెప్పారు. గత 20 ఏళ్లుగా భూములను చింతలపాళెం, వెంకటాపాళెం, శ్రీకాళహస్తి మండ లంలోని రామానుజపల్లె గ్రామాలకు చెందిన రైతులు అక్రమంగా ప్రవేశించి, సాగు చేసుకుం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ జరిపి, తమ భూములను ఇప్పించాలని కోరారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాతోతు హుస్సేన్‌కు ఏర్పేడు హైస్కూల్‌లో పీఈటీగా విధులు నిర్వ హిస్తున్న ఎస్టీ ఎంప్లాయిస్ ఆల్ ఇండియా అసోసి యేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ విన్న వించారు. శనివారం ఆయనను తిరుపతి పద్మావతి అతిథి గృహంలో కలిసి ఉద్యోగుల సమస్యల పట్ల వినతిపత్రం అందజేశారు.

పాఠశాలల బస్సుల తనిఖీ



బస్సును తనిఖీ చేస్తున్న ఎంవీఐ

శ్రీకాళహస్తి: పట్టణంలో పలు ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల బస్సులను శ్రీకాళహస్తి ఆర్టీఓ అధికారులు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా 9 బస్సులపై కేసులు నమోదు చేశారు. ఇందులో ఐదు బస్సుల్లో పరి మితికి మించి విద్యార్థులు తీసుకెళ్లడం, రెండు డ్రైవ ర్లకు సరైన లైసెన్సు లేకపోవడం, మరో రెండు ట్యాక్స్ చెల్లించకుండా తిరుగుతుండగా గుర్తించి, కేసులు నమోదు చేశారు.

ఈ సందర్భంగా ఎంవీఐ దామోదర్‌నాయుడు మాట్లా డుతూ ఈ కేసులు నమోదు చేసిన బస్సుల యాజమా న్యాల నుంచి రూ.70,400 వసూలు చేశామన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు, పాఠశాలల యాజ మన్యాలు బస్సుల విషయంలో అప్రమతంగా ఉండా లన్నారు. పరిమించి విద్యార్థులుంటే మరో బస్సును ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రైవేటు విద్యాసం స్థలకు బస్సులకు సంబంధించి అన్ని రికార్డులను సక్ర మంగా ఉంచుకోవాలన్నారు. లేని పక్షంలో వాహనా లను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇకపై తాము తరచూ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.

వైభవంగా అలుగు ఉత్సవం



పాపానాయుడుపేటలో అలుగు ఊరేగింపు

ఏర్పేడు: మండలంలోని పాపానాయుడుపేట ద్రౌప దీసమేత ధర్మరాజుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా చేనేత సంఘం ఆధ్వర్యంలో శనివారం అలుగు ఉత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామిఅమ్మ వార్ల విగ్రహాలకు పలు రకాల అభిషేకాలు, విశే షాలంకరణ చేసి, పూజలు జరిపారు. పోతురాజు తోపాటు అలుగును యువకులు పురవీధుల్లో ఊరే గించారు. ఊరేగింపు సమయంలో యువకులు వీర తాళ్లతో కొట్టుకుంటూ ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలో కుండపై ఏ ఆధారం లేకుండా కత్తిని నిలిపారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు.

నేడు అగ్నిగుండం

మండలంలోని పాపానాయుడుపేటలో ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో ఆదివారం రాత్రి అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమం నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

చెరువులో మట్టి అక్రమ తవ్వకాలు

- టీడీపీ నాయకుల బరితెగింపు
- లేఅవుట్లకు తరలిస్తూ రూ.లక్షలు కొల్లగొడుతున్న వైనం
- అటువైపు వెళ్లేందుకు భయపడుతున్న అధికారులు



చెరువులో మట్టిని తవ్వుతున్న జేసీబీ

శ్రీకాళహస్తి రూరల్: 'అధికారం మాది.. మమ్మల్ని అడిగేది ఎవరు?' అన్న రీతిలో టీడీపీ నాయకులు వ్యవహరిస్తున్నారు. జేసీబీలు, టిప్పర్లు పెట్టి చెరు వుల్లో మట్టిని అక్రమంగా తవ్వి లేఅవుట్లకు విచ్చల విడిగా తరలిస్తూ రూ.లక్షలు జేబుల్లో వేసుకుంటు న్నారు. శ్రీకాళహస్తి మండలం పోలి గ్రామంలోని చెరువులో స్థానిక టీడీపీ నాయకులు శనివారం తెల్ల వారుజామున మూడు గంటల నుంచి రెండు జేసీ బీలు 10 టిప్పర్లు పెట్టి యథేచ్ఛగా మట్టిని తవ్వి వెంకటగిరి మార్గంలోని లేఔట్లకు తోలుకున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన రైతులను 'అధికారం మా చేతిలో ఉంది జాగ్రత్త' అంటూ భయాందోళనకు గురిచేశారు. దీనిపై అధికారులకు సమాచారం ఇచ్చినా ఎటువంటి స్పందన లేదని స్థానికులు వాపోతున్నారు. చెరువుల్లో పెద్ద పెద్ద గుంతలు తవ్వితే వర్షాకాలం నీళ్లు చేరినప్పుడు అనుకోని ప్రమాదాలు ఎదురవుతాయని స్థానిక రైతులు భయాందోళన చెందుతున్నారు. దీనిపై ఇరిగేషన్ ఏఈని వివరణ కోరగా తాము చెరువులో మట్టి తవ్వకాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని గ్రామస్తులు తమకు సమాచారం ఇచ్చిన వెంటనే మట్టి తవ్వకాలు నిలిపివేయాలని చెప్పినా.. వారు తమ మాటలు లెక్కచేయడం లేదని చెప్పారు. ఈ విషయాలను పైఅధికారులకు తెలియజేస్తామని అన్నారు.



మట్టిని తరలిస్తున్న టిప్పర్